RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 10 మంగళవారం సంపుటి : 28 సంచిక : 216



## వాటర్ స్టోరేజ్ ట్యాంక్ పై నుండి పడి యువకుడు మృతి

2లో

# ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కలేనా..?

- హామీలు ఇచ్చిన నాయకులు కనుమరుగు..!
- పంచాయితీ నిధులే శాశ్వతమా?



(అగ్ని న్యూస్,యర్రగొండపాలెం) నియోజకవర్గం ప్రత్యేకించి ఎస్సీ నియోజకవర్గం ఏర్పాటు జరిగి సంవత్సరాలు జరుగుతున్న కూడా ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో శాశ్వత ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేయకపోవడం శోచనీయం. గతంలో కొందరు నాయకులు, అధికారులు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపడతామని అడ్డగోలుగా హామీలు ఇచ్చిన మాట మాత్రం వాస్తవం. ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం మాత్రం వినాయకుడి పెళ్లిలా మారింది. గత ప్రభుత్వంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం జరిగింది.

2లో

# పోతురాజు కాలువను ఆధునీకరించాలి



- నగర పాలక సంస్థ కమిషనర్ కి విన్నపం

8లో

# అట్టహాసంగా కందుల బ్రదర్స్ జన్మదిన వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 9)





నియోజకవర్గ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి,ఆయన సోదరుడు కందుల వేణుగోపాల్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 16వ బ్లాకు ఇంచార్జ్ ధనంకుల హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంట చిన సుబ్బారావు, కొమర ఏడుకొండలు, కోసన రత్నాకర్, పంట వెంకట సుబ్బయ్య, గుడిపాటి శశి కుమార్ గౌడ్, బొప్పరాజు శివ ఆదినారాయణ, ధనంకుల యోగి, సానికొమ్ము నాగేందర్ రెడ్డి, ప్రమోదు, కాయ కాకుల బాలు,16 బ్లాక్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పందెం కోడి రెస్టారెంట్ ఆధ్వర్యంలో....

పట్టణంలోని పదో వార్డు నందు విజయ టాకీస్ థియేటర్ సెంటర్లో పందెంకోడి రెస్టారెంట్ అధినేత బట్టగిరి శివా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కందుల రామిరెడ్డి, కందులవేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గుమ్మ నాగరాజు, షేక్ మస్తాన్,

2లో

## వాటర్ స్టోరేజ్ ట్యాంక్ పై నుండి పడి యువకుడు మృతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 9): మండలంలోని గొట్టిపడియ వెలిగొండ ప్రాజెక్టు ఆనకట్ట పక్కన నిర్మిస్తున్న వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ( ఇంటెక్ వెల్ ) పై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి వెస్ట్ బెంగాల్ కు చెందిన రధియా పహాన్ ( 26 ) అనే యువకుడు మృతి చెందాడు.సంఘటనా స్థలాన్ని ఎస్సై అంకమ్మ రావు పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును విచారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కలేనా..?

మొదటి పేజీ తరువాయి

అందుకు కారణం ముఖ్యంగా నాటి తహసిల్దార్ వాడేల వీరయ్య పేరు మాత్రం అద్భుతంగా చెప్పుకోవచ్చు.అప్పట్లో మంత్రి ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కృషి చేశారు. అలాగే ఆ ప్రాంతంలో ఉన్న నాలుగవ తరగతి ఉద్యోగుల భవన నిర్మాణాలను శాశ్వత తొలగింపు చేపట్టిన ఘనత ఆ తహసిల్దార్ కు మాత్రమే దక్కుతుంది.పాడుబడిన భవనాలను తొలగించారు. ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ అప్పటి మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ రెండు నెలలు ఓపిక పట్టండి ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో కోటి 72 లక్షల పైచిలుకు నిధులతోఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాన్ని చేపడతానని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా పరిస్థితి మాత్రం అలాగే ఉండిపోయింది నాడు ఆయన హామీ ఇచ్చారు అయినా నేటికీ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం జరగలేదు. కేవలం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి చేపట్టిన నిధుల వల్లనే ఆర్టీసీ బస్టాండ్ లో నిర్మాణాలు జరిగి ఉన్నాయి. వాటికి సైతం నాటి ప్రభుత్వం నిధులను మంజూరు చేసి ఉండలేదు. స్థల మంజూరు జరిగింది కానీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయని వైనం అప్పటి ప్రభుత్వ పెద్దలది. ఎర్రగొండపాలెం ఎస్సీ నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి అధికారులు తమ వంతు సహాయాన్ని అందించిన కూడా నాటి అధికారులు వాటిని విస్మరించారు. నియోజకవర్గ కేంద్ర ప్రజలు మాత్రం ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాన్ని చేపడితేనే నియోజకవర్గ రూపురేఖలు మారుతాయి అని అంటున్నారు. ఈలోగా ప్రభుత్వం మారిపోయింది. పాలకులు మారారు. ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం పనులు జరుగుతాయా లేదా వేచి చూడాలి మరి.

## అట్టహాసంగా కందుల బ్రదర్స్ జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి

కనిగిరి ఆంజనేయులు, దూపాటి శివ, తుమ్మేటి ఆంజనేయులు, మిల్క్ శ్రీను, వార్డులోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అలాగే పట్టణంలోని పలు ప్రాంతాలనాయకులు,కార్యకర్తలు కందుల రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పంతులు మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టడం వల్లే జగన్ కు ఓటమి



**- జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ**

అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 9): నాలుగు దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై గత ఏడాది సెప్టెంబర్ 9వ తేదీన వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసు బనాయించి 53 రోజుల పాటు జైలులో పెట్టిందని, అందువల్లే జగన్‌ను ప్రజలు ఛీకొట్టి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపించారని జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ అన్నారు.సోమవారం ఒంగోలులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారుయువతకు ఉపాధి,ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటుచేసి ఎంతో మందికి శిక్షణ ఇప్పించారని, దీనివల్ల రెండు లక్షల మంది యువత వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా కేసుపెట్టి అక్రమంగా అరెస్టు చేసి జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర ప్రజలందరూ రోడ్లపైకి వచ్చారని తెలిపారు. 70 దేశాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలు నిరసనలు తెలిపారని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకే చంద్రబాబును, టీడీపీని భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నించాడని, అయినా సరే ఎవరూ భయపడకుండా పోరాటం చేశారన్నారు.చంద్రబాబును జైలులో పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 53 రోజుల పాటు ప్రజలు రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, వివిధ రకాల ఆందోళన చేశారని తెలిపారు. చంద్రబాబు అరెస్టును దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయన్నారు. స్కిల్ కేసులో మొదట రూ.3వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారని, ఆ తరువాత రూ.300 కోట్లు అన్నారని, మళ్లీ కొద్దిరోజుల తరువాత రూ.30 కోట్లు అన్నారని, చివరకు 3 పైసల అవినీతి జరిగినట్లు కూడా నిరూపించ లేక పోయారన్నారు.చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు సైకో జగన్‌రెడ్డి కనీస వసతులు కూడా కల్పించలేదని,హైకోర్టు ఆదేశాలతో సౌకర్యాలు కల్పించారన్నారు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన చంద్రబాబుకు ప్రజలు ఎన్నికల్లో చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, తలెత్తుకుని సగౌరవంగా నిలబడేలా చేశారన్నారు. కుట్రలు, కుతంత్రాలకు పాల్పడిన జగన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని తెలిపారు. జగన్ తన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికే గత ఐదేళ్లలో చంద్రబాబుపై 12 తప్పుడు కేసులు పెట్టారని, డీజీ కొల్లి రఘురామిరెడ్డిని సిట్ అధిపతిగా నియమించి ఫైబర్‌నెట్, స్కిల్, ఓఆర్ఆర్ కేసుల్లో టీడీపీ నేతలను వేధించారని విమర్శించారు. ఐపీఎస్ అధికారులు రాజ్యాంగం ప్రకారం పనిచేయడకుండా జేపీఎస్ అధికారులుగా పనిచేశారని ఆరోపించారు. చంద్రబాబు 53 రోజుల తరువాత బెయిల్‌పై జైలు నుంచి విడుదలైనప్పుడు రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి 12 గంటల సమయం పట్టిందని, ప్రజలు ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి ఆయనకు స్వాగతం పలికారని తెలిపారు. దేశంలో అరెస్ట్ అయిన ఏ రాజకీయ నేతకూ ప్రజల నుంచి ఇంత పెద్దఎత్తున మద్దతు లభించిన సందర్భాలు లేవన్నారు. చంద్రబాబు నాయుడుపై అవినీతి మచ్చ వేయడానికి జగన్ చేసిన అరాచకాలు అన్నీఇన్నీ కావని, 70 ఏళ్ల వయస్సులోనూ ప్రజల కోసం చంద్రబాబు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని, మూడు నెలలు కూడా పూర్తి కాకుండానే రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. పింఛన్లు రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచారని, రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని, ప్రజల భూములు కొట్టేసేందుకు జగన్‌రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశారని, నిరుద్యోగులకు 16347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించారన్నారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణానికి, రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టారని చెప్పారు. జగన్ రోత పాలకుడు అయితే చంద్రబాబు ప్రజల తలరాతను మార్చే నాయకుడు అని స్పష్టం చేశారు.

### బర్త్ డే వేడుకలు వద్దు..

వరద బాధితులకు సాయం చేద్దాం 10వ తేదీ తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం లేదని నూకసాని బాలాజీ తెలిపారు. వరదలు వచ్చి విజయవాడ ప్రజలు కష్టాల్లో ఉన్నారని, వారికి అన్నివిధాల సాయమందించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారని, ఆయన స్ఫూర్తితో మనందం ముందుకు సాగుదామని తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారు పూలబొకేలు లాంటివి తీసుకురాకుండా ఆ డబ్బులు వరద బాధితులకు సాయంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి



## - మండల అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 9): నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత పాటించ కుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మండల అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీఓలతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే వాటిని పరిష్కారం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో నాణ్యతా లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని, త్రాగునీటి సమస్యలు, రహదారుల సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయాలని, గ్రామాల్లోని రైతులకు అధికారుల ం అందుబాటులో ఉండాలని వర్షాకాల సమయంలో వారికీ తగిన సూచనలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలను పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజా సంక్షేమం కోసమేనని, ప్రతీ అధికారి గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడాలన్నారు.

# నిమజ్జనానికి తరలిన గణనాథులు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం,(సెప్టెంబర్ 9): గత మూడు రోజులుగా వినాయక చతుర్థి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులు నిమజ్జనానికి తరలి వెళ్లాయి. పట్టణంలోని ఆయా వీధులలో గణనాధులను ఏర్పాటు చేసి ఉన్నారు.కమిటీ నిర్వాహకులు మూడు రోజులుగా వేడుకలు ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.పట్టణంలోని నాగుల చెట్టు వీధి అలాగే పడమటి బజారు, ఐడియా షోరూం వీధులలో ఏర్పాటు చేసినవిగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన వీధులలోని మహిళలు, చిన్నారులు అందరూ రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. నిర్వాహకులు గణనాథుడి పూజలో ఉంచిన లడ్డూలను ప్రత్యేక వేలం చేపట్టారు. డీజేలతో ఊరేగిస్తూ గణనాధులను నిమజ్జనానికి త్రిపురాంతకం కాలువ కు తరలించారు.

# డిగ్రీ కాలేజీలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల ( సెప్టెంబర్ 9): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు హాండ్స్ అఫ్ కంపాషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రాజెక్టు మేనేజర్ కటికల విజయ కుమారి ఎయిడ్స్ నియంత్రణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కందుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. సావిత్రి విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణ పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె. విజయబాబు ఎస్.కె అక్రమ్ జయసింహ జి.రమేష్, అతిథి ఆధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మధ్యాహ్నం అయినా సచివాలయానికి రాని సిబ్బంది




అగ్ని న్యూస్,తర్లుపాడు,(సెప్టెంబర్ 9): మండలం లోని తుమ్మల చెరువు గ్రామంలో గల సచివాలయం కు సమయం 11.45 నిమిషాలు అయిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ సైదులు,మహిళా పోలీస్ షమీబ్ తప్పా మిగతా సచివాలయ సిబ్బంది రాకపోవడం తో ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఉద్యోగులు విధుల పట్ల తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహించమని తెలియజేసినా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందికి గురి అవుతున్నారని గ్రామ ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

10 మంగళవారం , సెప్టెంబర్ 2024

# మురుగు నీరు నిలిచి..

# పాచితో నిండిన కాలువ




అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 9): మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో ప్రధాన దారిలో గల సైడ్ కాలువలు పూడి పోయి పూడిక తీపించక చిన్న పాటి వర్షానికే రోడ్ పై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. నీరు పోక పాచిని తలపిస్తూ మురుగు నీరు దుర్వాసన వస్తూ దోమలు జలచరజీవులు ఉండి ప్రజలు విషజ్వరాలకు గురయ్యే దుస్థితి నెలకొన్నదని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సైడ్ కాలువలు పూడికను తీసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అధ్వాన్నంగా తుమ్మలచెరువు

# ఎస్ సి పాలెం ట్యాంక్



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 9): మండలంలోని తుమ్మల. చెరువు గ్రామంలో గల ఎస్ సి పాలెం నీటి ట్యాంక్ పాచిని తలపిస్తూ అధ్వాన్నంగా ఉంది. చుట్టూ పాచి ఉండి నీరు పట్టుకునేందుకు కూడా జారి పోయేలా ఉందని, సంవత్సరం నుండి ట్యాంక్ ను కడిగిన దాఖలాలు లేవని పాలెం ప్రజలు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చొరవతో పాచిని తొలగించి ట్యాంక్ ని శుభ్రం చేయాలనీ పాలెం ప్రజలు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# ఎట్టకేలకు బి. చర్లోపల్లె బావి సమస్యకు పరిష్కారం



## - అగ్ని న్యూస్ కథనానికి స్పందించిన గూడూరి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 9): మండలంలోని బీ.చెర్లోపల్లె గ్రామము లో గత కొంతకాలం నుండి పాడుబడిన బావి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.స్థానిక సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మండల నిధుల ద్వారా పాడుబడిన బావిని వెంటనే పూడ్చాలని ఎంపీడీవో రాజుకుమార్ తెలపడంతో ఎట్టకేలకు కొన్ని దశాబ్దాల కాలం సమస్య సోమవారం పరిష్కారమైంది.

అగ్ని న్యూస్ ప్రచురించిన “అదుపు తప్పితే బావిలో” కథనాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఎరిక్షన్ బాబు బావిని పూడ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. వివిధ కార్యక్రమలలో ఉన్న ఆయన కి బావిని పూడ్చే కార్యక్రమం కొంత ఆలస్యం అవ్వడంతో , గ్రామస్తులు వర్షాకాలం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చోటు చేసుకున్నాయి.దీంతో సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి ఇటీవల జరిగిన గ్రామ సభలో బావి సమస్యను ఎంపీడీవో రాజు కుమార్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే మండల నిధుల ద్వారా బావి పూడ్చే కార్యక్రమానికి నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని బావి సమస్యను తెలుసుకొని బావిని పూడ్చిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు , సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ ఆకుమళ్ల శ్రీనివాసరెడ్డి కి మండల నిధుల ను మంజూరు చేసిన ఎంపీడీవో రాజుకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బాలకోటయ్య, టిడిపి నాయకులు పేరిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# బా జ పా నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం




అగ్ని న్యూస్, పొదిలి (సెప్టెంబర్9): నియోజక వర్గంలోని పొదిలి టౌన్ లో అసెంబ్లీ అధ్యక్షులు పివి కృష్ణారావు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. దాదాపు మార్కాపురం అసెంబ్లీ లోని మండలాలు అన్నింటిలో కన్వీనర్లను, మోర్చా నాయకులను అందరిని ఉత్సాహంగా బూతుల వారిగా పనిచేయాలని బిజెపి సిద్ధాంతాలను భావజాలాన్ని జాతీయతను, జాతీయ భావాన్ని, ప్రజల్లోనికి తీసుకొని వెళ్ళి పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి పార్టీ ఆవిష్కృతమైందని ఈ ఏడాదిలో జరిగిన ఎన్నికలలో లో బిజెపి మళ్లీ అధికారం చేపట్టిందని సబ్ కా సాత్, సబ్ కా వికాస్ జాతీయత , భారతీయత ప్రజల్లో అవగాహన కల్పించి మతపరమైన పార్టీ కాదు అందరి సౌలభ్యాన్ని చూసే పార్టీ అని పార్టీ, సభ్యత్వాలలో అందరూ చురుగ్గా పాల్గొని ఎక్కువ సభ్యత్వాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, కన్వీనర్ రమణారెడ్డి, పి. మురళి, బిజెపి కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన ఎంపీడీవో ,సర్పంచ్




అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్. 9): మండలంలోని బీ. చర్లోపల్లె గ్రామం లో ఉపాధి హామీ పథకం ద్వారా ఏరువా పేరారెడ్డి, శివరామి రెడ్డి, చిన్నా రమణారెడ్డి రైతుల పొలాలలో పండ్ల మొక్కలను సోమవారం ఎంపీడీవో రాజుకుమార్, సర్పంచ్ ఆకుమళ్ల శ్రీనివాసరెడ్డి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆహార వాణిజ్య కూరగాయల పంటల కన్నా ,పండ్ల తోటల పెంపకం పై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం కూడా రైతులకు సహకారం అందిస్తుండటంతో ఈ సాగు పై మక్కువ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బాలకోటయ్య, ఉపాధి హామీ టి ఏ. రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆకుమళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.

## సీతానాగులవరం లో పౌష్టికాహార వారోత్సవాలు



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 9): మండలంలోని సీతానాగులవరం గ్రామంలో మార్కాపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల సూపర్ వైజర్ కృష్ణ వేణి పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించి తల్లులకు తృణదాన్యాలు, చిరు ధాన్యాలు తినటం వలన పౌష్టికాహారం లభిస్తుందని తక్కువ ఖర్చు తో ఎక్కువ పౌష్టికహారం లభిస్తుందనితెలిపారు. అంగన్వాడీ కేంద్రం లో పౌష్టికాహారం బాలామృతం గుడ్లు, అంతేకాకుండా ఆకుకూరల్లో మంచి పోషకాహారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్ పావని పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అక్షయ పాత్ర కు నిధి సమర్పణ



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 9): విజయవాడ వరద బాధితులకు అండగా అక్షయ పాత్ర అద్భుతమైన సేవలు అందిస్తుంది. దీంతో విజయవాడ వరద బాధితులకు అండగా ఉండేందుకు మార్కాపురం లోని పలు సంఘాలు అక్షయ పాత్ర ద్వారా నిధులు సమర్పించారు. సోమవారం సూరె వెంకటేశ్వర్లు ద్వారా 1,12,216 రూపాయలు అక్షయపాత్ర సంస్థకు అందచేయడం జరిగింది. మనల్ని ఫ్లడ్ ఏరియా కుపోనివ్వని కారణం చేత,అక్కడ వర్షం కూడా పడుతుంది కనుక ఈవిధం గా అక్షయపాత్ర ప్రతినిధులకు సమీకరించిన నిధి అందచేయడం జరిగింది అని ఆయన తెలిపారు. సహాయం అందించిన సభ్యులు అందరికి ధన్యవాదములు చెప్పారు.

## ఏపీలో వరద నష్టం రూ.6,882 కోట్లు



### - ప్రాథమిక అంచనా సిద్ధం చేసిన ప్రభుత్వం

అగ్ని న్యూస్,అమరావతి(సెప్టెంబర్ 9) :ఏపీలో భారీ వర్షాలు, వరదల కారణంగా రూ.6,882 కోట్ల నష్టం వాటిల్లినట్టు ప్రభుత్వం ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రాథమిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆర్అండ్‌బీకి రూ.2,164.5 కోట్లు, నీటివనరుల శాఖకు రూ.1568.5 కోట్లు, పురపాలక శాఖకు రూ.1,160 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.750 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, పంచాయతీ రోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్య శాఖకు రూ.157.86 కోట్లు, గ్రామీణ నీటిసరఫరా కు రూ.75.5 కోట్లు, ఉద్యాన శాఖకు 39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపక శాఖకు రూ.2 కోట్లు" నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రాష్ట్రంలో పర్యటించి వరద నష్టాన్ని పరిశీలించారు.






# ముఖ్యమంత్రి సహాయ నిధికి సిద్ధా విరాళం

అగ్ని న్యూస్,విజయవాడ(సెప్టెంబర్ 9) : వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి మాజీ మంత్రి సిద్ధా రాఘవరావు 50 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. సోమవారం ఆయన విజయవాడలో ముఖ్యమంత్రిని కలిసి విరాళం ప్రకటించారు.

# గ్యాస్ సిలిండర్ పేలి... ఆస్తి నష్టం



అగ్ని న్యూస్, పొదిలి (సెప్టెంబర్ 9) : కొనకనమిట్ల మండలం, కాట్రగుంట గ్రామ పంచాయతీ, ఓబుళరెడ్డి పల్లె గ్రామంలో దుగ్గిరెడ్డి కొండారెడ్డి (సన్నాఫ్ శేషయ్య) అనే వారింట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి కాలిపోయాయని బాధితుడు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. సుమారు 2 లక్షలు మేర ఆస్తినష్టం జరిగినట్లు వారు తెలిపారు. దయచేసి ప్రభుత్వంవారు ఆదుకోవాలని కోరుతున్నారు .



# మిజోరం గవర్నర్ హరిబాబుకు అస్వస్థత

అగ్ని న్యూస్,హైదరాబాద్: హైదరాబాద్ పర్యటనలో ఉన్న మిజోరం గవర్నర్ హరిబాబు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను ఎయిర్ పోర్టు నుంచి గచ్చిబౌలి స్టార్ హాస్పిటల్‌కి తరలించారు. గవర్నర్ హరిబాబును తరలించేందుకు ఎమర్జెన్సీగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు అధికారులు. హరిబాబు గతంలో విశాఖపట్నం ఎంపీ గా పనిచేశారు. బీజేపీలో ఉమ్మడి రాష్ట్రంలో సీనియర్ నాయకులు గా గుర్తింపు పొందారు.


# వరద బాధితులకు అండగా మేం సైతం..!



(అగ్ని ప్రతినిధి, విజయవాడ)బుడమేరు... చిన్నదే... కానీ చేసిన నష్టం మాత్రం మాటల్లో చెప్పలేనంత. ప్రభుత్వం అధికారికంగా రూ. 6,880 కోట్లు అని లెక్క తేల్చింది. ఇదంతా రహదారులు, ప్రభుత్వ ఆస్తులు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు, వరద సాయం, పంట నష్టం.. అని లెక్క తేల్చింది. అయితే వాస్తవ పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నంగా ఉన్నాయి. వేలాది కుటుంబాలు వరద బారిన పడ్డాయి. లక్షలాది మంది నిరాశ్రయు లయ్యారు. రూపాయి రూపాయి పోగేసి కట్టుకున్న ఇల్లు నీటి ముంపునకు గురైంది. ఎంతో ఇష్టపడి కొనుక్కున్న వస్తువులు వరదలో కొట్టుకుపోయాయి. చివరికి కట్టుబట్టలతో మేడలపైకి చేరుకున్నారు. గుక్కెడు నీటి కోసం ఆశగా ఎదురుచూశారు. పిడికెడు మెతుకుల కోసం పరుగులు తీశారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల సాయంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. చివరికి ఐదు రోజుల తర్వాత వరద నీరు క్రమంగా తగ్గుముఖం పట్టడంతో ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో పరిస్థితులు చూసి కన్నీటిపర్యంతం అవుతున్నారు. బురద నీరు చేరిన ఇళ్లు... పాచిపట్టిన గోడలు... చీకిపోయిన బట్టలు... పాడైన వస్తువులు... నీటి పాలైన తిండి గింజలు... దాదాపు ప్రతి ఇంట్లో ఇదే పరిస్థితి. కట్టుబట్టలతో నడిరోడ్డుపై నాలుగు రోడ్ల కూడలిలో నిల్చుని... ఎటు వైపు వెళ్లాలా అనే విషయం అర్థకాక అలో లక్ష్మణా అంటున్నారు. ఇలాంటి వారికి మేమున్నాం అంటూ ఆపన్న హస్తం అందించేందుకు మనసున్న మారాజులు ముందుకు వస్తున్నారు. బాధితులను ఆదుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చారు. సినిమా నటులు, కార్పొరేట్ సంస్థల దిగ్గజాలు, బడా వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు... ఇలా ఎవరికి తోచినంత వారు ఆర్థిక సాయం అందించారు. వీరితో పాటు కొందరు సామాన్యులు కూడా మేము సైతం... మీ కోసం అంటూ ముందుకు వస్తున్నారు. వరదల్లో పూర్తిగా నష్టపోయిన వారికి ఉడతా భక్తితో సాయం అందిస్తున్నారు.

ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ వరదలో పాడైన తమ సంస్థ ఉత్పత్తులను పూర్తి ఉచితంగా సర్వీస్ చేస్తామని ప్రకటించింది. అలాగే ఏదైనా స్పేర్ పార్టులు అవసరమైతే సగం ధర చెల్లిస్తే చాలని చెప్పింది. ఇక విధ్యాధరపురం ప్రాంతానికి చెందిన ఓ సామాన్య స్టౌ మెకానిక్.. గ్యాస్ స్టవ్‌లను ఉచితంగా చేస్తామని ప్రకటించాడు. అలాగే ల్యాప్‌టాప్, కంప్యూటర్లను ఫ్రీగా సర్వీసింగ్ చేస్తానని ఓ యువకుడు హామీ ఇచ్చాడు. కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం ముందుకు వస్తున్నాయి. తెలుగు మహిళా కమిటీ సభ్యులు ఐదు రోజులుగా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తోంది. ఓ ట్రాక్టర్‌లో ఆహార పదార్థాలు, మంచినీళ్లు తీసుకుని రోజుకో కాలనీలో పర్యటిస్తున్నారు. బాధితులను ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రాలకు తరలించారు. పది మహిళలు...తాము దాచుకున్న సొమ్ముకు తోడు.. దాతల సాయంతో.. చీరలు, దుప్పట్లు అందిస్తున్నారు ఇప్పటికే సుమారు రూ. 10 లక్షల విలువైన సామాన్లను అందించారు. కొన్ని ప్రాంతాల్లో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నప్పటికీ పోలీసుల సాయంతో... శివారు ప్రాంతాలకు వెళ్లి సాయం అందిస్తున్నారు. ఇప్పుడు వీరి ఆదర్శంతో అనంతపురం, కర్నూలు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన మహిళా నేతలు కూడా తమ వంతు సాయం అందించేందుకు సిద్ధమవుతున్నారు.

## వరద బాధితులకు లలిత జ్యూవెలరీ రూ.కోటి విరాళం



అగ్ని న్యూస్,అమరావతి: డబ్బులు ఊరకే రావు అంటూ స్వీయ ప్రకటనలతో బంగారు వ్యాపార రంగంలో అగ్రస్థానంలో ఉన్న లలిత జ్యూవెలరీ యాజమాన్యం వరద బాధితులకు అండగా నిలిచింది.ఏపీ వరద బాధితుల కోసం కోటి రూపాయల చెక్ ను సోమవారం సీఎం చంద్రబాబుకు లలితా జ్యూవెలరీస్ అధినేత కిరణ్ కుమార్ అందచేశారు.

# పోతురాజు కాలువను ఆధునీకరించాలి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 9) : ఒంగోలు నగరంలో పోతురాజు కాలువ త్వరగా ఆధునికరించాలని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ వై వెంకటేశ్వరరావు కి సోమవారం ఉదయం ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.పోతురాజ కాల్వ గతంలో ఆధునికరణ పనులు మొదలు పెట్టి 20 శాతం పనులు మాత్రమే జరిగాయని,అది కూడ క్వాలిటీ లేని నిర్మాణం జరిగిందని వారు తెలిపారు. చాల చోట్ల గోడలు కూలి పోయాయని, నాసిరకం కాంక్రీట్ పనులు చేసి 30 నుంచి 40 కోట్లు బిల్లులు కూడ చేసుకున్నారని ఆరోపించారు.ఇప్పటికైన పోతురాజు కాల్వ ఆధునీకరించాలని రెండు వైపుల ఆక్రమణలు తొలిగించి, రెండువైపులా రోడ్డు నిర్మాణం చేసి నగరం, కర్నూలు రోడ్డు ముంపు నుంచి నగర ప్రజలను కాపాడాలని కోరారు. కాల్వ 518 అడుగులు వెడల్పు నగరంలో 9 కిలోమీటర్ల దూరం ఉంటుందని వారు వివరించారు.నగర కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో సంబంధించిన శాఖల అధికారులతో బృందం పర్యటిస్తామని, పనులు మొదలు అవుతాయని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. నగర పాలక సంస్థ కమిషనర్ ను కలిసిన ప్రతినిధులలో కొల్లా మధు , మారెళ్ళ సుబ్బారావు , ధన్నారపు మస్తాన్ రావు , రామయ్య చౌదరి ఉన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)